# వార్వా - నివాస్ సంఘంలో సభ్యులుగా చేరండి!
# పన్నులు, ఛార్జీలు, స్థానిక సమస్యల పరిష్కారానికి కలిసిరండి !
## - విశాఖ పురజనులకు విజ్ఞప్తి !

మిత్రులారా!

మహా విశాఖ నగరం లోని అపార్టుమెంట్లు, కాలనీలలోని పురజనులకు వార్వా - నివాస్ వందనాలు. అపార్ట్మెంట్‌వాసుల సమస్యలపై పని చేస్తున్న సంఘం గా విశాఖపట్నం అపార్ట్మెంట్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (వార్వా) మరియు కాలనీ సంఘాల సమాఖ్యగా 'నివాస్' అందరికీ సుపరిచితమే. మనమందరం ఎదుర్కొంటున్న ఉమ్మడి సమస్యలపై ఇటీవల' వార్వా నివాస్' సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నవి.

**ఆస్తి పన్ను పెంపుదల** :

కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ పథకం, రాష్ట్ర ప్రభుత్వం 2020 నవంబర్‌లో జారీ చేసిన 196, 197, 198 లజివోల పర్యవసానంగా ఇంటి పన్ను వసూలు అద్దె విలువ నుండి ఆస్తి విలువకు మార్చబడింది. ఇది చాలా అన్యాయం, అశాస్త్రీయం, అందుకే గత డిసెంబర్ నెల నుండి వార్వా నివాస్ గా అనేక సదస్సులు, సమావేశాలు, నిరసన ప్రదర్శనలు, ధర్నాలు, ర్యాలీలు, నోటిఫికేషన్ కు వ్యతిరేకంగా అభ్యంతరాలు అభిప్రాయాల సమీకరణ, సంతకాల సేకరణ వంటి కార్యక్రమాలతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించాం. పూర్వ ఐఏఎస్ ఆఫీసర్ ఇఏఎస్ శర్మ, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక నాయకులు ఎ.అజ శర్మ, లాయర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.వి.రామాంజనేయ రావు వంటి ప్రముఖులతో రెండు వెబినార్లు నిర్వహించాము. వీటిని వేలాది మంది వీక్షించారు. తద్వారా నగర సిటిజెన్‌లలో అవగాహన కొంత మేరకు పెంచగలిగాము. సుమారు 50 మంది కార్పొరేటర్లను, మేయర్ గారిని కలుసుకొని వినతి పత్రాలు సమర్పించాము.

నగర ప్రజానీకం తీవ్రంగా వ్యతిరేకించిన ఆస్తి పన్నుపై జీవిఎంసి కౌన్సిల్‌లో ఆగష్టు 07వ తేదీన జరిగిన చర్చలో అన్ని ప్రతిపక్ష పార్టీలకు చెందిన కార్పొరేటర్లు ముక్త కంఠంతో వ్యతిరేకించారు. కానీ, వైసిపికి చెందిన కార్పొరేటర్లు అధిష్టానం ఆదేశాలకు తలొగ్గి ఆస్తిపన్ను పెంపును ఆమోదించారు. ఈ పెంపుదల గడిచిపోయిన ఏప్రిల్ 01, 2021 నుండి అమలు చెయ్యాలని నిర్ణయించారు. అంటే, ఏదయినా పన్ను మార్పు భవిష్యత్ కాలంలోనే అమలు చేసే సంప్రదాయానికి కూడా నీళ్లు వదిలేశారన్న మాట.

మన పోరాట ఫలితంగా నివాస గృహాల ఆస్తి విలువపై ప్రతిపాదించిన 0.15% పన్నును జీవీఎంసీ కౌన్సిల్ 0.12%కి తగ్గించింది. పాత గృహాలపై పాత పన్నుపై 15% కంటే కొత్త పన్ను ఎక్కువగా ఉంటే పాత పన్ను మీద 15% కే ఆస్తి పన్ను పరిమితం చేస్తున్నారు. పాత పన్ను కొత్త పన్ను స్థాయికి చేరే దాకా ఇలా ప్రతి ఏడాదీ పెంచుతూనే వుంటారు. ఐదేళ్ళు అయ్యే సరికి పాత పన్ను కూడా రెట్టింపు అయిపోతుంది. ప్రతి ఏడాదీ ఆగష్టు నెలలో ఆస్తి విలువ పెంచుతారు. కాబట్టి, కొత్తపన్ను పద్ధతిలోనికి మారిన తర్వాత ప్రతి ఏడాదీ కొత్త పన్ను పెరుగుతుంది. ఇప్పటి వరకు అసెస్మెంట్ కాని గృహాలకు కొత్త పన్ను వర్తిస్తుంది. నివాస గృహాల ప్రజలే కాదు, చిన్న, మధ్య తరహా వ్యాపారులు కూడా ఈ ఆస్తి పన్ను పెంపుదలను తట్టుకోలేరు.

కొత్త ఆస్తి పన్ను చట్టం పినాల్టీల రాజ్యానికి తెర లేపింది. ఈ చట్టం ప్రకారం ఇంటి నిర్మాణంలో ప్లాన్ నుండి డీవియేషన్ ఉన్నా లేక ప్లాన్ లేకపోయినా భారీ పినాల్టీలు వేస్తారు. సచివాలయ వాలంటీర్లు 'మీ ప్లాన్ కాపీ ఇవ్వండి. ఇవ్వకపోతే 100% పినాల్టీ వేస్తామని' భయపెడుతున్నారు. పాత ఇళ్లన్నింటికీ ఇంటి ప్లానులు జీవీఎంసీ వద్ద వున్నాయి. కనుక ఇంటి ప్లాన్ల కోసం ప్రజలను అడగరాదని వార్వా నివాస్ నవంబర్ 23 వ తేదీన జీవీఎంసీ వద్ద ధర్నా నిర్వహించి, నగర మేయర్ గారికి, కమీషనర్ గారికి వినతి పత్రాలు సమర్పించారు. పినాల్టీలు వసూలు చేసే ఆలోచనను విరమించుకోవాలని కోరారు. మన విజ్ఞప్తిని మన్నించి, గౌరవ కమీషనర్ గారు మునిసిపల్ సిబ్బంది గాని, సచివాలయ సిబ్బంది గాని ఎవరైనా ప్లానులు ఇమ్మని అడిగితే, వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించారు.

**న్యాయ పోరాటం** : ఇంటి పన్ను అద్దె విలువ పద్ధతి నుండి ఆదాయంతో సంబంధం లేని ఆస్తి విలువ పద్ధతికి మార్చడం, భారీగా పెంచడం, గడచిపోయిన తేదీ నుండి అమలు చెయ్యడం, స్థానిక సంస్థలను నిర్లక్ష్యం చెయ్యడం వంటి అనేక అవకతవకలను సవాలు చేస్తూ, పన్ను పెంపుదలను ఉపసంహరించాలని కోరుతూ సెప్టెంబర్ 25వ తేదీన విజయవాడ టాక్స్ పేయర్స్ అసోసియేషన్ సీనియర్ అడ్వకేట్ సుంకర రాజేంద్ర ప్రసాద్ గారి ద్వారా హైకోర్టులో రిట్‌పిటిషన్ 21686/2021 వేసింది. ఈ కేసును నవంబర్

Scanned with CamScanner

23కి, తరువాత నవంబర్ 30కి, తర్వాత డిసెంబర్ 08కి ఆ తర్వాత డిసెంబర్ 16వ తేదీకి వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం మరియు మున్సిపాలిటీల స్పందన కోసం వాయిదాలు పడుతున్నది.

ఇదిలా ఉండగా, పెంచిన ఆస్తి పన్ను చెల్లించాలని నోటీసు లు పంపిస్తున్నారు. నోటీసుల్లో పాత పన్ను, కొత్త పన్ను, లైబ్రరీ సెస్సు, పినాల్టీల వివరాలు ఇస్తున్నారు. నోటీసుపై 15రోజులలోగా రాత పూర్వకంగా అభ్యంతరం తెలపాలి. లేనట్లయితే అంగీకరించినట్లేనని తీసుకొని అమలు చేసేస్తారు. కాబట్టి, నోటీసుని తేలిగ్గా తీసుకోవద్దు. నోటీసుపై మీ ఫిర్యాదు (కంప్లైంట్) వెంటనే జీవీఎంసీ వారికి ఇచ్చి అక్నాలెడ్జిమెంట్ (రసీదు) తీసుకోండి.

**చెత్త సేకరణ పై యూజర్ ఛార్జీల పెంపుదల :**

చెత్త సేకరణపై కూడా యూజర్ ఛార్జీలను ప్రజా వ్యతిరేకతను నిర్లక్ష్యం చేస్తూ భారీగా రు. 120/- లకు పెంచారు. షాపులు, బడ్డీలు, హోటళ్లు వంటి నివాసేతర గృహాలకు రూ.150/- నుండి రూ.15000/- వరకు చెత్త సేకరణ ఛార్జీలు నిర్ణయించారు. ప్రజల బాధలను నిర్లక్ష్యం చేసి, భారీగా పెంచిన యూజర్ ఛార్జీలను వార్వా - నివాస్ వ్యతిరేకిస్తున్నది. వార్వా నివాస్ గౌరవ మేయర్ శ్రీమతి జి.హరివెంకట కుమారి గారిని 2సార్లు కలిసి చెత్తపై యూజర్ ఛార్జీలు తగ్గించాలని విజ్ఞప్తి చేసాం. జోనల్ మరియు మెయిన్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపట్టిన ఫలితంగా తేది10.12.2021న జరిగిన కౌన్సిల్‌లో మురికివాడల్లోని గృహాలకు 60రూ॥లు తగ్గించాల్సి వచ్చింది. అపార్టుమెంట్ ప్రజలకు చెత్తపై ఛార్జీలు తగ్గించకపోవడం అన్యాయం. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పట్టణ సంస్కరణలతో నగరంలో ఏదైనా సర్వీస్ అందించాలంటే, ఆ సర్వీస్ కోసం అయ్యే ఖర్చు అంతటినీ నగర ప్రజల నుండే యూజర్ ఛార్జీల రూపంలో వసూలు చేస్తారు. కాబట్టి, యుజిడి ఛార్జీలు పెంచుతారు, తాగు నీటిఛార్జీలు పెంచుతారు.

ఇటీవలే ట్రూ అప్ పేరుతో విద్యుత్ ఛార్జీలు పెంచారు. ప్రభుత్వ విధానాల మూలంగా డిస్కామ్‌లకు అదనపు ఖర్చులు పెరుగుతున్నవి. వీటిని ప్రభుత్వమే భరించాలని, ప్రజల నుండి ట్రూ అప్ చార్జీల పేరుతో వసూలు చేయరాదని వార్వా నివాస్ నిరసన కార్యక్రమం చేపట్టింది. కోర్టుకేసు వల్ల తాత్కాలికంగా వెనక్కి తీసుకొని తిరిగి రిఫండ్ ఇస్తున్నారు. మళ్ళీ అమలులో పెట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. ఇవి నిరంతరం కొనసాగేలా ప్రణాళికలు రచిస్తున్నారు. ఇలాంటి వివిధ రకాలైన సమస్యలను జీవీఎంసీతో గాని, ఇతర రంగాల అధికార్లతో గాని వార్వా నివాస్ చేపడుతున్నవి. అవసరాన్ని బట్టి సమైక్య పోరాటాలు నిర్వహిస్తున్నవి. కాబట్టి, వార్వా - నివాస్ చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనాలని విజ్ఞప్తి చేస్తున్నాము. అలాగే, సభ్యత్వం తీసుకొని సంఘాన్ని బలోపేతం చెయ్యవలసిందిగా కోరుతున్నాము.

**సభ్యత్వం : అపార్ట్మెంట్ అసోసియేషన్ వార్వాకి Enrolment Form ఇచ్చి, అపార్టుమెంట్లలో వుండే ఫ్లాట్లకు ఒక్కొక్క ఫ్లాట్‌కి ఏడాదికి రూ.10/-లు చొప్పున సభ్యత్వ రుసుము చెల్లించాలి. వ్యక్తిగత ఇళ్ళకి ఒక్కొక్క ఇంటికి రూ 10/- లు చొప్పున నివాస్‌కి సభ్యత్వ రుసుము చెల్లించాలి. కాలనీ అసోసియేషన్‌లు ఏడాదికి రూ.500/- నివాస్‌కి సభ్యత్వం చెల్లించాలి.**

గాజువాక జోన్, మద్దిలపాలెం జోన్లలో వార్వా నివాస్ కమిటీలు మురికి కాలువలు, గోతులు పేరుకుపోయిన రోడ్లు, కుక్కలు, పందులు, మంచినీటి సరఫరా, కాలుష్యం తదితర స్థానిక సమస్యలపై జివిఎంసి జోనల్ కమీషనర్‌కు మెమోరాండం ఇచ్చి పరిష్కారం కోసం చేపట్టారు. తమరు కూడా వార్వా నివాస్‌లో చేరి సమస్యల పరిష్కారానికి సహకరించ వలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము.

తేది:10.12.2021

విశాఖపట్నం

| | |
|---|---|
| **విశాఖపట్నం అపార్ట్మెంట్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ - వార్వా** | **గ్రేటర్ విశాఖ కాలనీ రెసిడెంట్స్ సంఘాల సమాఖ్య - నివాస్** |
| (రిజిస్టర్డ్ నం. 1319/2005) | (రిజిస్టర్డ్ నం. 501/2011) |

**ప్రచురణకర్త : బి.బి.గణేష్, ప్రధాన కార్యదర్శి, వార్వా., బి-25, జీవనసౌధ, ఎల్ఐసి క్వార్టర్స్, విశాఖ. ఫోన్‌నెం: 9440133400, 9491789269**

Scanned with CamScanner